
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 118 | బుధవారం 19 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# 22ఏ భూ బాధితులకు అండగా బీఆర్ఎస్



- 22ఏ భూ బాదితులకు బిఆర్ఎస్ లీగల్ సెల్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందుబాటులో ఉంటారు
- మంచి మాటతో ప్రభుత్వం వినక పోతే ఎలాంటి పోరాటానికి అయినా సిద్ధం
- ముఖ్యమంత్రి,పొంగులేటికి రియల్ ఎస్టేట్ బాగా తెలిస్తే.. బీఆర్ఎస్ నాయకులకు పోరాటాలు తెలుసు.

**తెలంగాణ భవన్:**

22ఏ భూ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు హామీ ఇచ్చారు. బుధవారం తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత భూ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం కుట్రతో భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చుతుంది.కష్టాల్లో ఉన్న వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది 22ఏ భూ బాదితులకు బిఆర్ఎస్ లీగల్ సెల్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందుబాటులో ఉంటారు. మంచి మాటతో ప్రభుత్వం వినక పోతే ఎలాంటి పోరాటానికి అయినా సిద్ధం. 30 ఏళ్ల క్రింద రిజిస్ట్రేషన్ అయితే ఇప్పుడు ఎందుకు ఇబ్బంది అవుతుంది. నిషేధిత జాబితా నుండి తీసివేయాలంటే 30 శాతం నుంచి 50 శాతం వరకు కమీషన్ తీసుకుంటున్నారు అని చెబుతున్నారు. మంత్రి నిషేధిత - మిగతా3లో

## ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం

# నా రాజకీయ జీవితంలో చూడలేదు

- ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే విలువ ఉంటుందన్న చంద్రబాబు
- వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని వ్యాఖ్య
- జగన్ కు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోంది



**అమరావతి**

శాసనసభ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించిన వైసీపీ అధినేత జగన్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడిన సీఎం... ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం తన సుదీర్ఘ రాజకీయ జీవితంలోనే ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే వాటికి సరైన గుర్తింపు, విలువ ఉంటాయని, సభకు హాజరుకాకుండా బయట ఎంత మాట్లాడినా ప్రాధాన్యత ఉండదని తెలిపారు. గతంలో తాను సవాల్ చేసి అసెంబ్లీ నుంచి బయటకు వచ్చినప్పటికీ, తమ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం చివరి వరకు సభలోనే ఉంటూ ప్రజాసమస్యలపై పోరాడారని - మిగతా3లో

## 37 డిగ్రీ కాలేజీలకు

# కొత్త భవనాలు

- 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు: మంత్రి లోకేశ్
- రాష్ట్రంలో 37 డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామన్న మంత్రి
- 175 నియోజకవర్గాల్లో మోడల్ గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రణాళిక
- ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, కడప లైబ్రరీ 9 నెలల్లో పూర్తి చేస్తామని హామీ




OM SAI RAM
SOUTH INDIA
DATTA FILMS
PRATHYAKSHA DAIVAM SHIRIDI SAI
TELUGU
STAR CAST
BHANU CHANDAR, SEETHA, VIJETHA, M. RAMALINGA REDDY, NAGARKARA, SATHISH, SRI KRISHN RAMESH, RAJKUMAR ETC.




DIALOGUES : DASAM VENKATARAO.
MUSIC : KISHAN KAVADIYA
DOP : SURYA (CHENNAI)
EDITOR : JANAM RAMASHARMA.(JK)
VFX : CHANDU ADI
D-1. : BHANU PRAKASH
5.1 : VENKATESH ADDANKI
LYRICS : BIKKI KRISHNA, RAMARAO MUTHU NURI, AJAYSHARMA, DASAM, KONDAVEETI.
SINGERS : RAMYA BEHARA, SRI SOUMYA NIHARIKA, UMANEHA, KISHAN KAVADIYA.

PRODUCER:
MACHHA RAMALINGA REDDY

STORY-SCREEN PLAY-DIRECTOR
KONDAVEETI SATHYAM




PRATHYAKSHA DHIVA SHIRDI SAI
KANNADA
Dialogue &Lyrics
Ravi Raj
Singers
Archana Ravi, Rashmi Balu,
Santha Mani, Swetha prabhu, K. V. Mukesh.
Dubbing & Songs Recording
Milton Studio -Bangalore.




SAYEA ENGVEETTU DAIVAM
TAMIL
DIALOGUES & LYRICS: S.P. CHAKRAPANI
TAMIL SINGERS:
S. SUNANDA, P. CHITRA,
S. SABITHA, S.P. CHAKRAPANI
DUBBING STUDIO:
SUDHAKAR RAJASRI
SALIGRAMAM, CHENNAI

ALL RIGHTS, IN 9 LANGUAGES AVAILABLE FOR BUSINESS.

## 37 డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాలు..

రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇందులో భాగంగా సొంత భవనాలు లేని 37 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించామని శాసనసభలో ప్రకటించారు. ఇవాళ శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం ఆ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 103కి చేరిందని, కళాశాలకు అవసరమైన భూమి అందుబాటులో ఉందని చెప్పారు. ప్రత్యేక పథకం కింద ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, ధ్వంసమైన ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు ల్యాబ్స్, కంప్యూటర్లు, బెంచీలను ఎమ్మెల్యే కోటా నిధుల (గ్రా4) కింద సమకూర్చుకోవాలని సూచించారు. ఒక్కో డిగ్రీ కళాశాల పూర్తిస్థాయిలో నిర్మించడానికి సుమారు రూ.15 కోట్లు ఖర్చవుతుందని, దశలవారీగా అన్ని కాలేజీలకు మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు.

**గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలో గ్రంథాలయాల వ్యవస్థను బలోపేతం చేయడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని లోకేశ్ తెలిపారు. కడపలో గ్రంథాలయ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే మాధవీ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాబోయే తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గ్రంథాలయాలకు చెందాల్సిన సెస్సు నిధులను ట్రెజరీకి మళ్లించిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ నిధులను తిరిగి గ్రంథాలయ శాఖకు అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. మంగళగిరిలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీ విజయవంతమైందని, రాత్రి 8 గంటల తర్వాత కూడా 300 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకరిస్తే గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేయవచ్చని పిలుపునిచ్చారు.

## కొత్త పార్టీ పెడుతున్నా..

మాజీ ఎంపీ వి. విజయసాయి రెడ్డి తన రాజకీయ పునః ప్రవేశంపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించారు. వైసీపీలోకి తిరిగి వెళ్తారంటూ జోరుగా సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెడుతూ, సొంతంగా కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తన కొత్త పార్టీకి శ్రీవారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విజయసాయి రెడ్డి వివరించారు. ప్రజల పక్షాన బలమైన గొంతుకను వినిపించేందుకే కొత్త పార్టీ పెడుతున్నానని స్పష్టం చేశారు. పార్టీకి సంబంధించిన పూర్తి వివరాలు, భవిష్యత్ కార్యాచరణను ఈ నెలలోనే విజయవాడలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడిస్తానని తెలిపారు. దేశం ఎల్‌నినో ప్రభావం లేకుండా సుభిక్షంగా ఉండాలని కూడా స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. గతేడాది తన రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయి రెడ్డి, ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటూ వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, కొన్ని నెలలకే ఆయన తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. రాజకీయాల్లోకి తిరిగి వస్తానని, సొంతంగా ఒక మీడియా సంస్థను కూడా ప్రారంభిస్తానని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ పలు జాతీయ, రాష్ట్ర అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఆయన తిరిగి వైసీపీ గూటికి చేరతారనే ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలోనే ఆయన స్పందిస్తూ.. తనది స్వతంత్ర భావజాలమని, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా నిర్ణయం తీసుకుంటానని ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే 'భారత్ జన వికాస్' పేరుతో ఆయన పార్టీ పెట్టబోతున్నారంటూ సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తాజాగా తిరుమలలో ఆయన చేసిన ప్రకటనతో ఈ ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే సొంత జెండాతో ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఖాయమైంది.

## 22ఏ భూ బాధితులకు అండగా బీఆర్ఎస్

-మొదటిపేజీ తరువాయి

జాబితా నుండి తీసేశారట..ముఖ్యమంత్రి నిషేధిత జాబితాలో పెట్టించారట. ముఖ్యమంత్రి,పొంగులేటికి రియల్ ఎస్టేట్ బాగా తెలిస్తే..బీఆర్ఎస్ నాయకులకు పోరాటాలు తెలుసు.ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదు. భువనగిరిలో 40వేల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. సీఎంకు నాలుగు సార్లు చెప్పారని అన్నారు. ముఖ్యమంత్రి , పొంగులేటిని భర్తరఫ్ చెయ్యి...అన్ని సజావుగా జరుగుతాయి.ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఎందుకు లంచాలు ఇవ్వాలి. నిషేధిత జాబితాలో పెట్టిన వాటిని వెంటనే తొలగించాలి.ముఖ్యమంత్రికి తెలియకుండా జరిగితే పొంగులేటిని వెంటనే భర్తరఫ్ చేయాలి. 22ఏ నిషేధిత భూముల విషయంలో ఏ1 రేవంత్ రెడ్డి,ఏ2 పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎకరాల్లో కొని గజాల్లో అమ్ముతున్నారని ముఖ్యమంత్రి అంటున్నారు. హిల్ట్ పాలసీతో ఉద్యోగాలు పోగొట్టారు.ప్రజలకు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు. ప్రభుత్వం చేసిన కుట్ర.. వెంటనే సుమోటోగా స్వీకరించి తొలగించాలి.భూ భారతీ సైట్ పని చేయడం లేదు. అవసరం అయితే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిద్దాం'అని పిలుపునిచ్చారు.

## భారీ చిత్రాలకు కొత్త రూల్..

భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరల పెంపు ద్వారా అదనంగా వచ్చే వసూళ్లలో 20 శాతం మొత్తాన్ని సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించాలని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్‌డీసీ)కు ఇవ్వాలని ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. 'పెద్ది', 'రాజాసాబ్', 'మనశంకర వరప్రసాద్ గారు', 'అఖండ 2' వంటి చిత్రాలకు ఇది వర్తించనుంది. ఈ సినిమాల టికెట్ ధరల పెంపుతో వచ్చిన కలెక్షన్‌లో 20 శాతాన్ని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు, టీజీఎఫ్‌డీసీ ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది. ఈ 20 శాతం వాటాను ఎగ్జిబిటర్ల (థియేటర్ల యజమానులు) నుంచి వసూలు చేసి, సంబంధిత ఖాతాల్లో జమ చేయాల్సిన బాధ్యత నిర్మాతలపై ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఇటీవల విడుదలైన భారీ చిత్రాలతో పాటు భవిష్యత్తులో రాబోయే పెద్ద సినిమాలకు కూడా ఈ నిబంధన కచ్చితంగా అమలు చేయాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయంతో సినీ పరిశ్రమలోని కార్మికుల సంక్షేమానికి ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు

-మొదటిపేజీ తరువాయి

గుర్తుచేశారు. కానీ వైసీపీ నేతలు మాత్రం సభకు రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని, ప్రజాస్వామ్యాన్ని చులకన చేస్తున్న జగన్‌కు అసలు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ అసెంబ్లీ నుంచి తప్పించుకుంటున్నారని, డీఎస్సీ అంశంపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో కోత పెట్టిన బీసీ రిజర్వేషన్లను తమ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించిందని, ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలు స్వాగతిస్తుంటే జగన్ ఇంకా బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

## సీటు రగడ..

తెలంగాణ కాంగ్రెస్‌లో పరకాల అసెంబ్లీ టికెట్ వ్యవహారం మరోసారి వేడెక్కింది. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల పిలుపునిచ్చారు. దీనిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత తీవ్రంగా స్పందించారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే అభ్యర్థిని ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మరోసారి టికెట్ ఇస్తామని రేవంత్‌రెడ్డి ఎలా చెబుతారని సుష్మిత నిలదీశారు. పరకాలలో రేవూరి ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో టికెట్లను పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని, నేతలు కాదని అన్నారు. తన తండ్రి కొండా మురళిని రేవంత్‌రెడ్డి ఎందుకు పక్కన పెడుతున్నారని సుష్మిత ప్రశ్నించారు. కొండా మురళి సాధారణ నేత కాదని, కింగ్ మేకర్ అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్‌లో తొలుత కోరింది కొండా దంపతులేనని గుర్తుచేశారు. పీసీసీ చీఫ్ అయిన తర్వాత రేవంత్‌రెడ్డి తమ ఇంటికి వచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాకపోయినా కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సుష్మిత పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆ హామీ ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. సంగారెడ్డి టికెట్‌ను అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పిన సీఎం.. పరకాల విషయంలో మాత్రం తానే ఎలా నిర్ణయం చెబుతారని నిలదీశారు. యువతకు టికెట్లు ఇవ్వాలని చెబుతూ రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇస్తామని చెప్పడం ఏంటని ఆమె ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం పదవిని కాపాడుకోవాలంటే నిబద్ధత అవసరమని వ్యాఖ్యానించారు. బీసీల పట్ల వివక్ష చూపుతున్నారంటూ ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపైనా సుష్మిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మరో 'పొంగు' ఉందని, ఆ పొంగు ఎక్కువ కాలం ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి ఎవరో తెలియని పరిస్థితి ఉందంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి.

## 2027 ఎన్నికలే లక్ష్యం..

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తన వ్యూహాలకు పదును పెట్టారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, గతంలో 2007లో తనకు చారిత్రక విజయాన్ని అందించిన "దళిత-బ్రాహ్మణ" సామాజిక సమీకరణాన్ని ఆమె తిరిగి తెరపైకి తెస్తున్నారు. వరుస ఓటములతో కుదేలైన పార్టీని గట్టెక్కించేందుకు ఈ పాత ఫార్ములానే సరైన మార్గమని ఆమె విశ్వసిస్తున్నారు.

ఈ వ్యూహంలో భాగంగా, పార్టీలో కీలక నేత, తన అత్యంత సన్నిహితుడైన సతీశ్ చంద్ర మిశ్రాకు మాయావతి అదనపు బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన, ఇకపై పార్టీకి సంబంధించిన లీగల్, మీడియా విభాగాలకు కూడా నేతృత్వం వహించనున్నారు. అలాగే, కేంద్రం ఎన్నికల సంఘానికి సంబంధించిన వ్యవహారాలను సైతం ఆయనే పర్యవేక్షిస్తారని మాయావతి ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో మిశ్రా పాత్ర అత్యంత కీలకం కానుందని ఆమె స్పష్టం చేశారు.

దీనికి తోడు, 2027 ఎన్నికల బరిలో నిలిపే బ్రాహ్మణులతో పాటు ఇతర అగ్రవర్ణాల అభ్యర్థులను బీఎస్పీ ఇప్పటి నుంచే ఖరారు చేయడం ప్రారంభించింది. తమ తాజా వ్యూహాలతో ప్రత్యర్థి పార్టీలలో కలవరం మొదలైందని మాయావతి వ్యాఖ్యానించారు. 2007 నాటి "సర్వజన్" (అన్ని వర్గాల హితం) నినాదాన్ని పునరావృతం చేస్తూ, ఈసారి కూడా అగ్రవర్ణాలకు ప్రాధాన్యతనిస్తూ మరిన్ని సీట్లు కేటాయిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

గతంలో 2007లో "హాథీ నహీ గణేశ్ హై.. బ్రహ్మ, విష్ణు, మహేశ్ హై" అనే వినూత్న నినాదంతో బీఎస్పీ 206 స్థానాలను కైవసం చేసుకుని, 30 శాతం ఓట్ షేర్‌తో అధికార పీఠాన్ని అధిష్ఠించింది. అయితే, ఆ తదుపరి ఎన్నికల్లో పార్టీ ప్రాబల్యం క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒకే ఒక స్థానానికి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో సున్నా స్థానాలకు పార్టీ పరిమితమైంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని సుమారు 10 శాతం బ్రాహ్మణ ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపుతుండగా, మాయావతి అనుసరిస్తున్న ఈ పాత ఫార్ములా ఆమెకు మళ్లీ పూర్వ వైభవాన్ని తెచ్చిపెడుతుందా అనేది వేచి చూడాలి.

## హార్ముజ్‌పై ఇరాన్ పట్టు సడలుతోందా?

ప్రపంచ ఇంధన రవాణాకు గుండెకాయలాంటి హార్మూజ్ జలసంధి ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ కీలక సముద్ర మార్గంపై ఇరాన్ ఆధిపత్యం క్రమంగా తగ్గుతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అమెరికా నౌకాదళం కొనసాగిస్తున్న దిగ్బంధం, ప్రత్యామ్నాయ మార్గాల్లో పెరుగుతున్న నౌకల రాకపోకలు ఇందుకు కారణంగా నిలుస్తున్నాయి. దీంతో యుద్ధం మొదలైన తర్వాత తొలిసారిగా హార్మూజ్‌పై ఇరాన్ పట్టు బలహీనపడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

ట్రాఫిక్ దారి మారింది

సముద్ర నౌకల కదలికలను పర్యవేక్షించే మెరైన్‌ట్రాఫిక్ గణాంకాల ప్రకారం.. గత వారం హార్మూజ్ జలసంధిని కనీసం 95 నౌకలు దాటాయి. అంతకుముందు వారంలో ఈ సంఖ్య 118గా ఉంది. అయితే నౌకలు ఎంచుకుంటున్న మార్గంలో కీలకమైన మార్పు కనిపించింది. గత రెండు వారాల్లో హార్మూజ్ దాటిన నౌకల్లో దాదాపు 80 శాతం ఒమన్ వైపు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నాయి. ఈ మార్గాన్ని ఐక్యరాజ్యసమితి అనుమతించింది. అయితే దీన్ని ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇరాన్ హెచ్చరికలను పట్టించుకోకుండా అమెరికా రక్షణపై నమ్మకంతో నౌకలు ఈ మార్గంలో సాగుతున్నాయి.

**టోల్ వసూలు చేసే అవకాశం తగ్గింది**

ఇరాన్ సూచించిన మార్గాన్ని నౌకలు ఎంచుకోకపోవడంతో ఆ దేశానికి మరో దెబ్బ తగిలింది. జలసంధి మీదుగా వెళ్లే నౌకల నుంచి టోల్ వసూలు చేసే అవకాశం తగ్గింది. మధ్యప్రాచ్య దేశాలు కూడా ఈ విధానాన్ని అంగీకరించేందుకు ఆసక్తి చూపడం లేదు.

**చీకటి నౌకల రాకపోకలు**

సౌదీ అరేబియా, కువైట్, యూఏఈ వంటి చమురు ఉత్పత్తి దేశాలు భారీ చమురు నౌకలను హార్మూజ్ మీదుగా పంపిస్తున్నాయి. గల్ఫ్ ఆఫ్ ఒమన్ దాటిన తర్వాత అక్కడి నుంచి ఇతర నౌకలకు చమురును బదిలీ చేస్తున్నాయి. ఇరాన్ దాడులను తప్పించుకునేందుకు కొన్ని భారీ నౌకలు తమ ట్రాన్స్‌పాండర్లను ఆపివేస్తున్నాయి. దీంతో వాటి కదలికలను సాధారణ ట్రాకింగ్ వ్యవస్థలు కూడా గుర్తించలేకపోతున్నాయి. ఈ రహస్య రాకపోకలను 'డార్క్ షిప్పింగ్'గా పిలుస్తున్నారు.

**ట్రంప్ కీలక ప్రకటన**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హార్మూజ్ జలసంధికి సంబంధించి కీలక ప్రకటన చేశారు. జలసంధిలో ఉంచిన సముద్రపు మైన్లను తొలగించామని తెలిపారు. నౌకాదళ దిగ్బంధం కొనసాగుతోందని స్పష్టం చేశారు. హార్మూజ్ జలసంధి నుంచి సాధారణంగా ప్రపంచ చమురు, సహజ వాయువు రవాణాలో దాదాపు ఐదో వంతు సాగుతుంది. తాజాగా అమెరికా అంచనాల ప్రకారం.. హార్మూజ్ మీదుగా, ప్రత్యామ్నాయ మార్గాల గుండా కలిపి రోజుకు సుమారు 1.5 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరుగుతోంది. యుద్ధానికి ముందు ఉన్న రోజువారీ 2 కోట్ల బ్యారెళ్ల సగటుకు ఇది చేరువ కావడం గమనార్హం.

## జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం

జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, ఇక్కడికి రావడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న తొలి అమెరికా రాయబారి ఆయనే కావడం విశేషం. బుధవారం శ్రీనగర్‌లో ఆయన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం సెర్గియో గోర్ మీడియాతో మాట్లాడుతూ, "భారత్‌లో ఇది అత్యంత కీలకమైన ప్రాంతం. నేను ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఇది ఎంతో రమణీయమైన ప్రదేశం" అని కొనియాడారు. కశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు మెరుగుపడిన నేపథ్యంలో, అమెరికా పౌరుల కోసం జారీ చేసిన ప్రయాణ హెచ్చరికలను (ట్రావెల్ అడ్వైజరీ) సడలించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పలువురు అమెరికన్లు ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా రాయబారి సెర్గియో గోర్, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కూడా సమావేశం కానున్నారు. అనంతరం గురువారం ఆయన లద్దాఖ్‌లో పర్యటించనున్నారు. కాగా, కశ్మీర్ సమస్యలు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన అంతర్గత విషయాలని, ఇందులో వాషింగ్టన్ జోక్యం అవసరం లేదని, అందుకే అమెరికా రాయబారితో ఈ అంశాలను ప్రస్తావించబోనని ఒమర్ అబ్దుల్లా ఈ పర్యటనకు ముందే స్పష్టం చేశారు.

## పుట్లూరు కీ చెందిన గుత్తా భాస్కర నాయుడు ఆంధ్రప్రదేశ్ జాతీయ రైతు పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యాడు ....



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 19** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం పి చింతలపల్లి కి చెందిన గుత్తా భాస్కర నాయుడు ని ఆంధ్రప్రదేశ్ జాతీయ రైతు పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి గా జాతీయ రైతు పరిరక్షణ సమితి చైర్మన్ మందాడపు శ్రీనివాసరావు ఎన్నుకోవడం జరిగింది. గుత్తా భాస్కర నాయుడు ఇదివరకే హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్వీనర్ గా కొనసాగుతున్నాడు. హెచ్ఆర్ఏజె లో గత 18 నెలల నుండి కొనసాగుతూ అనేక రకాల రైతు సమస్యలు. ప్రజల సమస్యలు. వివిధ రకాల సమస్యలు. పరిష్కరిస్తూ రైతుల ప్రజల మన్ననలు పొందుతూ ఉన్నారు. ఇదే క్రమంలో భాస్కర నాయుడు చేస్తున్నటువంటి అనేక సేవలు గుర్తించి జాతీయ రైతు పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. భాస్కర నాయుడు మాట్లాడుతూ రైతులకు ప్రజలకు మరింత చెరువ కావాలనే మంచి ఆశయంతో ముందుకు వెళుతున్న తనకు ఈ అవకాశం ఇచ్చిన జాతీయ రైతు పరిరక్షణ సమితి చైర్మన్ మందాడపు శ్రీనివాసరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో రైతులు వేసిన పంటలకు మద్దతు ధర కోసము. కల్తీ విత్తనాలను అరికట్టడంలోనూ. కల్తీ క్రిమిసంహారక మందుల తయారీని నివారించడంలోనూ. రైతులకు సంబంధించిన పనిముట్లకు వివిధ రుణాలను సబ్సిడీ రూపంలో అందజేయడానికి ప్రభుత్వంతో ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో వ్యవహరిస్తానని తెలియజేశారు. ఈ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతుల ప్రజల మన్ననలు పొందుతానని తెలియజేశారు. జాతీయ రైతు పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా గుత్తా భాస్కర నాయుడు ను స్థానిక రైతులు కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకట నాయుడు. గుత్తా రామాంజనేయులు నాయుడు పాల్గొన్నారు.

## శాప్ చైర్మన్ రవినాయుడు శాప్ ఎండీ భరణి ఐఎఎస్ క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించే దిశగా చేపట్టారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ...



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 19** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో క్రీడల్ని, క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడలో ఆయన శాప్ చైర్మన్ రవినాయుడు గారిని, శాప్ ఎండీ భరణి నీ కలిశారు. నియోజకవర్గంలోని యువత మరియు క్రీడాకారుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు, వారికి మెరుగైన క్రీడా మౌలిక వసతులు, శిక్షణా సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఖేలో ఇండియా' పథకం కింద అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మల్టీపర్పస్ ఇండోర్ హాల్ మరియు స్క్వాష్ కోర్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతిపాదిత మల్టీపర్పస్ హాల్ మరియు స్క్వాష్ కోర్టు ద్వారా స్థానిక యువత, క్రీడాకారులు నిత్య శిక్షణ పొందడంతో పాటు వివిధ స్థాయి పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను మరింతగా మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. అదేవిధంగా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని, క్రమశిక్షణను, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఈ సదుపాయాలు ఎంతో దోహదపడతాయన్నారు. అర్బన్ నియోజకవర్గంలో అనువైన స్థలాన్ని గుర్తించి మల్టీపర్పస్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనను సిద్ధం చేసి... ఖేలో ఇండియా పథకం కింద అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. వీటిని నిర్మాణానికి కావాల్సిన నిధులను మంజూరు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై శాప్ చైర్మన్ రవినాయుడు సానుకూలంగా స్పందించారు. మల్టీపర్పస్ ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## జిల్లేడుబండ రిజర్వాయర్‌పై కదలిక..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పరిహారం, పునరావాసం కోరుతున్న రైతులు**

ముంపునకు గురయ్యే భూములకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, ఇళ్లు కోల్పోయే వారికి పునరావాసం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పుట్టపర్తి రహదారి సమీపంలో ఇంటి స్థలాలు ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న మంత్రులు.. ముందుగా ఇంజినీర్ల బృందాన్ని పాడరాళ్లపల్లికి పంపి రిజర్వాయర్ ఎత్తు పెంపుతో కలిగే ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించనున్నారు. గ్రామం, సాగుభూములు, ఇళ్లు, నీటి ప్రవాహ మార్గాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనున్నారు. పరిశీలన నివేదిక ఆధారంగా రైతులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలపై ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రులు తెలిపారు. గతంలో పరిష్కారం కాని సమస్యకు క్షేత్రస్థాయి పరిశీలనతో పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బాధిత రైతులు శాసనసభ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రులు శ్రీ సత్య కుమార్ రామానాయుడును కలుసుకొని విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.


## ఆగస్టులో ఆవిరవుతున్న అన్నదాతల ఆశలు

-మొదటిపేజీ తరువాయి

మండలాల్లో తక్కువ వర్షపాతమే నమోదయింది. ఈ వర్షాకాల సీజన్‌లో 482.4 మిల్లీమీటర్ల సగటు వర్షపాతానికిగానూ ఇప్పటివరకు 423.8 మిల్లీ మీటర్లు నమోదైంది. వర్షపాతం లోటు హనుమకొండ జిల్లాలో అత్యధికంగా 45.95 శాతం ఉండగా, అతి తక్కువగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 22.18 శాతంగా ఉంది. రాష్ట్రంలోని 621 మండలాలకుగాను 264 మండలాల్లో లోటు, ఎనిమిదింటిలో అత్యధికలోటు ఉంది. 257 మండలాల్లో సాధారణం, 92 మండలాల్లో అధిక వర్షపాతం నమోదయింది.

## పురోహితుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి బ్రాహ్మణ పురోహిత సంఘం కృతజ్ఞతలు**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు19:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో క్వశ్చన్ అవర్లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పురోహితుల సమస్యలను ప్రస్తావించడంపై బ్రాహ్మణ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా పురోహితుల సమైక్య పోరాడుతోందని రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి సునీల్ శర్మ నేతృత్వంలో జరుగుతోందని వివరించారు. పౌరోహిత్యాన్ని బ్రాహ్మణుల కుల వృత్తిగా గుర్తించాలని పురోహితుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని ఇప్పటికే పలు వినతి పత్రాలు అందజేశామని పేర్కొన్నారు రాబోయే పుష్కరాల్లో పురోహితులకు తగు ప్రాధాన్యత కల్పించాలని అందరి విజ్ఞప్తిని తమ వాణి ద్వారా ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి అనపర్తి బ్రాహ్మణ పురోహితులు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతూ సంఘ ప్రతినిధులు మారేళ్ళ గంగరాజు శర్మ అనపర్తి గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గరిగిపాటి సూర్యనారాయణ మూర్తి రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యులు జి ఎల్ రవి శంకర్ రెడ్డి సురేష్ శర్మ నాగదేవర సూరిబాబు శర్మ బ్రదర్స్ ధరణికోట శివార్చకులు రాజా తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## రైతులకు సామూహికంగా ఎలుకల మందు పంపిణీ చేసిన కూటమి నాయకులు




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 19:** అనపర్తిమండలంలోని మహేంద్రవాడ గ్రామం రైతు సేవా కేంద్రంలో రైతులకు సామూహికంగా ఎలుకల మందును పంపిణీ చేశారు. పంటలను ఎలుకల బెడద నుంచి రక్షించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో రైతులకు అవసరమైన మందును అందజేశారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు సత్తి వెంకట సుబ్బారెడ్డి, పడాల చంటి రెడ్డి, గొలుగూరి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతులతో కలిసి ఎలుకల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు ఎలుకల వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్తానన్న మంత్రి పదవి ఇవ్వలేదు.... నాగబాబును మోసం చేశారు... మోసం చేయడం చంద్రబాబు కి వెన్నతో పెట్టిన విద్య

శాసన సభలో లోకేష్ గొప్పలు

డీఎస్సీ పై శాసన మండలి కి వస్తే చర్చ కు సిద్ధం...

కూటమి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఫైర్....



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 19:** జన సేన నాయకుడు కొణిదల నాగబాబు ను ముఖ్య మంత్రి చంద్ర బాబు మోసం చేశారని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎద్దేవా చేశారు. అమరావతి లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో నాగబాబు కు మంత్రి పదవి ఇస్తామని చంద్ర బాబు లేఖ విడుదల చేశారని గుర్తు చేశారు ఇపుడు మోసం చేశారని పేర్కొన్నారు. ఇది కూటమి ప్రభుత్వం అంతర్గత వ్యవహారం అయినప్పటికీ నాగ బాబు తన కి ఉన్న వ్యక్తి గత అభిమానం తో తను ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. ప్రతిపక్షం లేని శాసన సభ లో విద్య మంత్రి నారా లోకేష్ తనకు తానే గొప్పలు చెబుతున్నారని దుయ్యబట్టారు. ఆయన మాటలకి కొద్దిమంది భజన బ్యాచ్ అబ్బో అంటున్నారని విమర్శించారు. చేతనైతే శాసన మండలి కి వచ్చి డీఎస్సీ అవకతవకలపై సమగ్ర చర్చ కు రావాలని అన్ని చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు. ప్రభుత్వ అవినీతికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని శాసనమండలిలో చర్చకు పెడతామని ఆయన సవాలు విసిరారు. అసెంబ్లీలో గొప్పలు చెప్పుకోకుండా శాసనమండలికి వచ్చి తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని తోట త్రిమూర్తులు డిమాండ్ చేశారు. డీఎస్సీ సమస్యపై చర్చ జరిగితే ప్రభుత్వ తప్పులు బయటపడతాయనే భయంతోనే కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గుతోందని ఆరోపించారు.
ముఖ్యంగా డీఎస్సీలో ఈ డబ్ల్యు సి కోటా అమలు కాకపోవడంపై ప్రభుత్వం వెంటనే సమాధానం ఇవ్వాలని కోరారు. ఇది పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరూ తెలుసుకోవాల్సిన అంశమని స్పష్టం చేశారు. జనసేన నేత నాగబాబుపై కూడా విమర్శలు గుప్పించారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఆయన్ను మోసం చేశారని ఆరోపించారు.

## పరిటాల శ్రీ రామ్ పరిటాల సునీత లకు వివాహ ఆహ్వానం అందజేసిన జనసేన రాష్ట్ర నాయకులు చిలకం మధుసూదనరెడ్డి దంపతులు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 19** ధర్మవరం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి దంపతులు తమ కుమారుడి వివాహశీ బెంగుళూరు లో జరుగుతుంది కనుక తప్పక రావాలని కోరుతూ వివాహ ఆహ్వానం తెలుగుదేశం ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి పరిటాల శ్రీ రామ్, రాప్తాడు ఎమ్మెల్యే శ్రీ మతి పరిటాల సునీత లకు ఈ ప్రత్యేక వివాహ ఆహ్వానం అందజేశారు.

## చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగు తమ్ముళ్లు

బీసీలే తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలన్న తెలుగుదేశం నాయకులు



**అంకుశం న్యూస్,నల్లమాడ,ఆగస్టు:19:** సత్య సాయి జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గం, నల్లమాడ మండల కేంద్రమైన సత్యమ్మ సర్కిల్లో బీసీలకు 34% రిజర్వేషన్ రిజర్వేషన్లు కల్పించిన చంద్రబాబు నాయుడు కి తెలుగు తమ్ముళ్లు మండల కన్వీనర్ మైలే శంకర్,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మైలే శంకర్,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన వర్గాల వారికి పార్టీలో సముచిత న్యాయం పాలనలో వారికి సింహభాగం కల్పించే చారిత్రాత్మకమైన నిర్ణయం చంద్రబాబు నాయుడు తీసుకున్నారు. 16 వేలకు పైగా స్థానిక సంస్థల పదవులను తిరిగి బీసీలకు కట్టబెట్టే సందర్భం వీటికన్నిటికీ శాసనసభ వేదికైందని అలాగే బీసీలకు స్థానిక ఎన్నికల్లో 34% రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభ్యుల మధ్య మంగళవారం శాసనసభలో ప్రకటించారు. అవి రెండు చోట్ల సభల్లో ఉన్నాయని వాటిని అమలుపరిస్తామని వెల్లడించారు,తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు తెలుగుదేశం పక్షాన ఉన్నారని వారికి ఏప్పుడు న్యాయం చేశారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం చేయడం చాలా సంతోషకరమని వారు ఏ నిర్ణయం తీసుకున్న బీసీలు కట్టుబడి ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,కొట్లో మంజూ రెడ్డి,అరవింద్ బాబు,బాబావలి,జె పెద్ద గంగులప్ప,మేష శంకర్,డి.రమేష్,వలంహరీష్,డీలర్లు రంగరాజు,ఎం శంకర,గట్ల దామోదర్, ఎస్ నరసింహులు,పాపారాయుడు,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అనపర్తిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 19:** అనపర్తి నియోజకవర్గ అనపర్తి ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి సంఘం ట్రెజరర్ నాగలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం నాయకులు, సభ్యులు డాగురె చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంక్షేమ సంఘం నాయకులు, సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్ చేసినఅనంతరం అల్పాహారం ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు నరసింహారావు మాట్లాడుతూ..ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, కాలాన్ని, సంఘటనలను, మనుషుల జ్ఞాపకాలను భద్రపరిచే గొప్ప కళ అని అన్నారు. ఫోటోగ్రఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో లూయిస్ డాగురె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, వారి సంక్షేమం కోసం సంఘం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో అనేక మార్పులు వచ్చినప్పటికీ, ఫోటోగ్రాఫర్ సృజనాత్మకతకు ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని, ఫోటోగ్రాఫర్ల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఫోటోగ్రఫీ వృత్తికి గౌరవం, ఫోటోగ్రాఫర్లకు భద్రత, సంక్షేమం కల్పించే దిశగా ముందుకు సాగుతామని సంఘం సెక్రటరీ మహేష్ మాట్లాడుతూ..ఒక ఫోటోగ్రాఫర్ తీసిన ఒక్క చిత్రం ఎన్నో సంవత్సరాల తర్వాత కూడా ఒక సంఘటనను కళ్లముందు నిలబెట్టే శక్తిని కలిగి ఉంటుందని అన్నారు. ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా వివిధ కార్యక్రమాలను కవర్ చేస్తూ ఫోటోగ్రాఫర్లు సమాజానికి సేవ చేస్తున్నారని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం తరపున నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. సంఘ సభ్యుల ఐక్యత, పరస్పర సహకారంతో సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురెను స్మరించుకుంటూ, ఆయన అందించిన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచ ఫోటోగ్రఫీ రంగానికి పునాది వేసిందని నాయకులు పేర్కొన్నారు. నేటి ఆధునిక డిజిటల్ ఫోటోగ్రఫీకి మూలాలు వేసిన మహనీయుడిగా డాగురె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియోగ్రఫీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నరసింహారావు, అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సెక్రటరీ మహేష్, ట్రెజరర్ నాగలక్ష్మి, జాయింట్ సెక్రటరీ శ్రీహరి, శివ సుబ్రహ్మణ్యం, శ్రీను, స్వామి, రవి, మణికుమార్,సుబ్రహ్మణ్యం, చైతు, శేఖరు,సరిత, వనజ తదితర ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్నా నదికి తుంగభద్ర జలాలు

**గంగ పూజ నిర్వహించిన పెన్నహోబిలం ఆలయ సింబ్బంది**



**అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 19 :** ఉరవకొండ మండల పరిధిలోని పెన్నాహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయా సమీపముం నందు పెన్నా నదికి తుంగభద్ర జలాలు చేరిన సందర్భంగా ఆలయ అధికారులు,ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో గంగ పూజ కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ రేగటి నాగరాజు, ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు,ధర్మకర్తల మండలి సభ్యులు మరియు దేవస్థాన అర్చకులు పాల్గొని పెన్నా నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుంగభద్ర జలాలు పెన్నా నదికి చేరడంతో దేవస్థాన పరిసర ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా స్వామివారి కృపతో ప్రజలకు, భక్తులకు సుఖశాంతులు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి సభ్యులు బొల్లినేని పద్మాక్షి,కురుబ ఇందిరమ్మ,బోయ ఎర్రమ్మ,రామకృష్ణ,చంద్ర మౌళి స్వామి,యం.సి నారాయణప్ప,ధనుజయ ఆచారి,మోపిడి గోవిందు, అర్చకులు ద్వారకానాథ్ స్వామి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి పుట్టిన రోజు వారోత్సవాలలో భాగంగా కదిరి పట్టణంలో మొక్కలు నాటిన మెగా యూత్ ఫోర్స్




**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:19:** కోట్లాది మంది మెగా అభిమానుల ఆరాధ్య దైవం పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వారోత్సవాలలో భాగంగా మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో కదిరి పట్టణం పిల్లవంక కాలనీలో మొక్కలు నాటడం జరిగింది.ప్రకృతిని కాపాడటం మన అందరి బాధ్యత ప్రకృతి సమస్త మానవాళికి ఔషధం వంటిది ప్రకృతిని పరక్షించుకుంటే మనకు ఆరోగ్యాన్ని ,ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచుతుంది అంతే కాకుండా భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరాన్ని అందించిన వారం అవుతాము.కావున అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి గారి పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా దేశ వ్యాప్తంగా అభిమానులు ఆయన పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం,అన్నసమర్పణ,మంచినీటి పంపిణీ ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ చిరంజీవి వారికున్న అభిమానాన్ని పలువిధాలుగా చాటుతూ ఉంటారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పర్యావరణం పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని కదిరి నియోజక వర్గం మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ దాసరి కార్తీక్,జిల్లా కో-కన్వీనర్ లక్ష్మణ కుటాల తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ కడపల సుధాకర్ రెడ్డి,ఉమ్మడి అనంతపురం జిల్లా కో కన్వీనర్ కొండ్రెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా,మెగా యూత్ ఫోర్స్ కమిటీ సభ్యులు పోరకాల రాజేంద్ర ప్రసాద్,చక్రధర్ బాబు,రఘునాథ్,చిరంజీవి,ముని గోపాల్,హరి బాబు , మిథున్ చక్రవర్తి,రాజ,అంజి , నరసింహులు , మెగా అభిమానులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు, మీడియా ప్రతినిధులకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సుభాష్

**చరిత్రను చిత్రాల్లో సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ**



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 19:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫోటోగ్రఫీ అనేది కేవలం చిత్రాలను బంధించే కళ మాత్రమే కాదని, సమాజ చరిత్రను, సంస్కృతిని, భావోద్వేగాలను, అభివృద్ధి గాథలను తరతరాలకు అందించే శక్తివంతమైన మాధ్యమమని మంత్రి పేర్కొన్నారు. ఒక మంచి ఫోటో వేల పదాలకు సమానమని, సమాజంలో చోటుచేసుకునే అనేక ఘటనలకు అది సజీవ సాక్ష్యంగా నిలుస్తుందని ప్రకృతి అందాలు, సాంస్కృతిక వైభవం, ప్రజల జీవన విధానం, సామాజిక మార్పులను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని మంత్రి కొనియాడారు. విపత్తులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు వంటి అంశాలను తమ కెమెరాల ద్వారా ప్రజల ముందుకు తీసుకువస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో ఫోటోగ్రఫీ రంగం మరింత విస్తరించిందని, యువత ఈ రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతిభను చాటుకోవాలని మంత్రి సూచించారు. ప్రజా జీవితంలోని ప్రతి ముఖ్య ఘట్టాన్ని చిత్ర రూపంలో భద్రపరుస్తూ చరిత్రను సజీవంగా నిలుపుతున్న ఫోటోగ్రాఫర్లందరికీ మంత్రి సుభాష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సంక్షేమ పదాలు అర్హులైన వారందరికీ అందాలి

వివిధ ప్రజా పంపిణీ, గ్రా+ సమస్యలపై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష

జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి,ఆగస్టు,19:** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (గ్రణా) అమలు, గ్యాస్ సిలిండర్ల సరఫరా, ఇ-కేవైసీ సేవల పురోగతిపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ బుధవారం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని సిఎస్డిటిలు, ఆర్ఎస్డిటిలు, ఆయిల్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు, గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లు మరియు ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.
జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు సంక్షేమ పథకాల పారదర్శక అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దీపం పథకం గ్యాస్ బుకింగ్స్, రేషన్ లబ్ధిదారులకు ఐవిఆర్ఎస్ ద్వారా అందుతున్న సేవలపై అధికారులతో సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల లభ్యత, వినియోగదారులకు సకాలంలో రీఫిల్స్ అందించడం మరియు నిలిచిపోయిన (బ్యాక్‌లాగ్) సరఫరాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దీపం పథకం కింద సబ్సిడీ జమకాని కేసులను తక్షణమే పరిశీలించి లోపాలను సరిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్యాస్ కనెక్షన్ల ఇ-కేవైసీ పెం డింగ్ సమాచారాన్ని సమీక్షించడమే కాకుండా, రైస్ కార్డుల ఇ-కేవైసీ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొత్త రైస్ కార్డుల జారీ, మార్పులు చేర్పుల సేవలతో పాటు, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (గ్రా+=గా) ద్వారా వచ్చిన అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. ఆహార భద్రతను పర్యవేక్షించేందుకు ప్రతి మండలంలో విజిలెన్స్ కమిటీలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఆగస్టు నెలకు సంబంధించిన రేషన్ బియ్యం మరియు నిత్యావసర వస్తువుల పంపిణీ ప్రక్రియ సుఫీలంగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుండి చౌక ధరల దుకాణాలు (ఫ్రీ ాష్ట్రశీజూం) మరియు అంగన్‌వాడీ (×జణూ) కేంద్రాలకు సరుకుల రవాణా వేగవంతంగా జరగాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వంశీ కృష్ణ రెడ్డి,డిఎం రాజు నాయక్,మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## వ్యవసాయ, అనుబంధ శాఖలపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సమీక్ష.





**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 19 :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో ప్రైమరీ సెక్టార్ పై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సమీక్ష నిర్వహించారు. ముందుగా గత ప్రైమరీ సెక్టార్ సమావేశంలో చర్చించిన అంశాలపై వివిధ శాఖ అధికారులు తీసుకున్న చర్యలను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్-నినో పరిస్థితులు ఎదురవుతున్న నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ-పంట డిజిటల్ క్రాప్ సర్వే 68 శాతంపైగా పూర్తి కాగా, పూర్తిగా చేపట్టాలన్నారు. జిల్లాలో 502 గ్రామాల పరిధిలో 48,900 ఎకరాల్లో హాఫ్ మూన్ మోడల్ లో పంటల సాగు చేయాల్సి ఉండగా, ఇందులో పురోగతి తక్కువగా ఉందని, మరింత పెంచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీలో (ఏపీఎఫ్ఆర్)లో రైతుల రిజిస్ట్రేషన్ మరింత చేపట్టాలన్నారు. హార్టికల్చర్ పంటల పరిధిలో ఈ క్రాప్ బుకింగ్ వచ్చే నెల 15వ తేదీలోపు పూర్తిగా చేపట్టాలని ఆదేశించారు. పురుగు మందులు, విత్తనాలకు సంబంధించి డిసిఓ పరిధిలో పిఏసిఎస్ లో ఒకటి పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టాలని, ఇందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కెసిసి కార్డులు ఉన్న మత్స్యకారులకు బ్యాంకులలో రుణాలు ఇవ్వడం లేదని, రుణాలు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంకి సూచించారు. ఇందులోభాగంగా ఈ ఖరీఫ్ లో మైనస్ 36 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడం జరిగిందని, జిల్లాలో సాధారణ పంటల సాగు విస్తీర్ణం 3,43,394 హెక్టార్లకు గాను, 1,87,598 హెక్టార్లలో అనగా 55 శాతం మాత్రమే పంటల సాగు చేయడం జరిగిందని, వేరుశెనగ 30 శాతం మాత్రమే సాగు కాగా, కంది 116 శాతం సాగు కావడం జరిగిందని, ఎల్-నినో పరిస్థితుల వల్ల ఐడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, సిరికల్చర్, ఎపిఎంఐపి, పశుసంవర్ధక శాఖ, మార్క్ఫెడ్, మార్కెటింగ్, డ్వామా, తదితర శాఖల పరిధిలో ఆయా కార్యక్రమాల ప్రగతి గురించి జాయింట్ కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలురెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డ్వామా పిడి సలీమ్ భాష, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, ఏపీసీఎన్ఎఫ్ ఎస్పీఎం డా.నవీన్, కెవికె శాస్త్రవేత్త మల్లీశ్వరి, జిల్లా సెరికల్చర్ అధికారి మెహతాజి సుల్తాన్, జిల్లా ఫిషరీస్ అధికారి విజయకృష్ణ, మార్కెటింగ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే దగ్గుపాటి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి

# నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు

**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 19** ఒక సామాన్య క్లస్టర్ ఇంచార్జ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవిని ఎమ్మెల్సీగా ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రమాదేవి దంపతులు, ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రమాదేవితో పాటు ఆమె భర్త టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అనంతపురం నియోజకవర్గంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు... ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లాలో ప్రజా ప్రతినిధులు అందరితో కలిసి సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమాదేవికి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయి అని చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. ఒక



సామాన్య బీసీ మహిళకు ఎమ్మెల్సీ పదవి రావడం అన్నది చిన్న విషయం కాదని.. తెలుగుదేశం పార్టీతోనే ఇది సాధ్యమని అన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన బీసీ మహిళలకు ఎమ్మెల్సీ అవకాశం అందించడంపై సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు నూతన ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి కచ్చితంగా న్యాయం చేస్తానని దళవాయి రమాదేవి తెలిపారు.

## అనంతలోపోలీసు పిల్లలకు 'ప్రతిభా పురస్కారాలు'

జిల్లా ఎస్పీ పి. జగదీష్

పదవ తరగతి నుండీ పి.జి వరకు చదువులో ప్రతిభ చూపిన 109 మంది పోలీసు పిల్లలకు రూ. 6.35 లక్షలు అందజేత

ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపు

స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 19** అనంతపురం జిల్లాలో పోలీసు పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పోలీసు శాఖ అన్ని విధాలుగా పిల్లలకు అండగా ఉంటుందని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు?పదో తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) వరకు చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 109 మంది పోలీసు పిల్లలకు లిజిల్లా ఎస్పీ పి.జగదీష్, బుధవారం 'ప్రతిభా పురస్కారాలు' అందజేశారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో రాత్రింబవళ్లు విధి నిర్వహణలో బిజీగా ఉండే సిబ్బంది పిల్లలు చదువుల్లో రాణించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో దేశానికి, సమాజానికి మంచి పేరు తేలాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, పలువురు పోలీసు అధికారులు, ఎస్పీ సీసి ఆంజనేయ ప్రసాద్, పలువురు పోలీసు అధికారుల సంఘం అడ్హక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సూర్య కుమార్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, సరోజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీడీపీ తోనే బీసీల రాజకీయ అభివృద్ధి సాధ్యం.

## విద్యార్థి నేత అమర్ యాదవ్....



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 19** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఇతర పదవులలో బీసీ వర్గాల ప్రజలకు 34% రిజర్వేషన్లను తాము స్వాగతిస్తున్నామని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి,ఐక్య విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం నాడు జేఏసీ కార్యాలయం విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ, గతంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా తమ బీసీలకు అత్యధికంగా 34 శాతం రిజర్వేషన్లను కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు బీసీ వర్గాల ప్రజలందరూ రుణపడి ఉంటామని తెలిపారు. 55 శాతం ఉన్న బీసీలకు గతంలో 27% అన్ని రాజకీయ పార్టీలు కల్పించేవని, ఇప్పుడు బీసీలకు అని నామినేటెడ్ పదవులలో, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత చంద్రబాబుకె దక్కుతుందని, ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయంగా, ప్రభుత్వ ఉద్యోగాలలో, ఇతర అన్ని వనరులల్లో తమ వర్గాల ప్రజలకు 34 శాతం రిజర్వేషన్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, ప్రశాంత్, రాజేష్,రేవంత్, గోవింద నాయక్ లు పాల్గొన్నారని ఐక్య విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ తెలిపారు.

## కాపు సామాజిక వర్గానికి తగిన దామాషాలో రిజర్వేషన్లు కల్పించాలి

**ముఖ్యమంత్రికి కాపు సామాజిక ప్రముఖులు ఆకుల శ్రీనివాస్ వినతి**



**విజయవాడ, ఆగస్టు 19:** కాపు సామాజిక వర్గానికి వారి జనాభాకు తగిన దామాషాలో రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు కాపు సామాజిక వర్గ ప్రముఖులు ఆకుల శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సీఎం చంద్రబాబు ఈ మేరకు కాపు రిజర్వేషన్ల అంశంపై స్పష్టతనివ్వాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్రాతిపదికన ఇచ్చిన 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్‌ను దేశంలో ఎక్కడైనా కుల ప్రాతిపదికన 5о5, 6о4, లేదా 7о3 గా విభజించి అమలు చేస్తున్నారా? కాపులకు ఈ డబ్ల్యూ ఎస్ లో 5% రిజర్వేషన్ అమలు చేయకపోవడంపై సవివరమైన వివరణను ముఖ్యమంత్రి ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 2024 జూన్ నుండి నేటివరకు ఈ డబ్ల్యూ ఎస్ (ఎఫ్) లేదా బీసీ (ఎఫ్) ద్వారా కాపులకు రిజర్వేషన్లు కల్పించడానికి కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో స్పష్టం చేయాలని ఆకుల శ్రీనివాస్ కోరారు. గత నివేదికలు, జీవోలు పరిశీలించి జీవో ఎంఎస్ నెంబర్ 30/1994 మరియు జస్టిస్ పుట్టుస్వామి కమిషన్ నివేదిక అంశాలను ప్రస్తావిస్తూ ఆ వివరాలను తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో ఎంఎస్ నెంబర్ 66 (తేది: 14-07-2021) మరియు జుబౌ ఈ డబ్ల్యూ ఎస్ రోస్టర్ పాయింట్ల అమలులో కాపు సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని ఆకుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

**జనాభా నిష్పత్తి ఆధారంగా రిజర్వేషన్లు:**

బి.సి.లకు స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు ఇస్తున్నట్లే, జనాభా దామాషా ప్రకారం కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 12% ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. కాపు రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదా లేదా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదా అనేది స్పష్టంగా తెలియజేయాలన్నారు. కాపు సామాజిక వర్గానికి తగిన రీతిలో రిజర్వేషన్లు కల్పించి కాపు సామాజిక వర్గంలో ఉన్న ఆందోళనను తొలగించాలని ఆకుల శ్రీనివాస్ కోరారు.

## గుత్తా హరికి "కళారత్న" అవార్డు




**అంకుశం న్యూస్అనంతపురము, ఆగష్టు 19 :** జిల్లాకు చెందిన సీనియర్ కవి, రచయిత, సామాజిక కార్యకర్త, పాత్రికేయుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడుకు "కళారత్న" అవార్డు దక్కింది. ప్రముఖ సాంస్కృతిక సంస్థ "వే ఫౌండేషన్" 13వ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతి మహతి ఆడిటోరియంలో ఇటీవల అవార్డును ప్రదానం చేశారు. శ్రీనాథ మహాకవి ముని మనవడు, ప్రముఖ శాసన పరిశోధకులు డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య, తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. వి. ఉమ, జడ్పీ ఉప సిఈఓ డా. జి. వెంకటనారాయణ, డా. గరికపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మూడు దశాబ్దాలుగా విద్య, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవ, మీడియా రంగాల్లో గుత్తా హరి విశేష సేవలందిస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులుగా, ఏపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఆయన పనిచేస్తున్నారు. పలు కవితలు, విమర్శ వ్యాసాలు, వార్తాకథనాలు రాసి ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. గుత్తా హరికి "కళారత్న" అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## గోవింద నామస్మరణతో స్తోత్రాద్రి ( కదిరి కొండ ) గిరిప్రదక్షిణలో పెద్దయెత్తున శ్రీ వారి భక్తాదులు.



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:19:** శ్రీ సత్య సాయి జిల్లా,కదిరి రూరల్ కుమ్మర వాండ్ల పల్లి గ్రామంలో శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు కాటమ రాయుడుగా,శ్రీ కొండల లక్ష్మీ నారసింహుడుగా వెలసిన స్తోత్రాద్రికి ప్రతి నెలా శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా పెద్దయెత్తున కదిరి కొండ గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్న భక్తులు.తలచినంతనే మోక్షం ప్రసాదించే ఆ దేవదేవుని స్తోత్రాద్రి గిరి ప్రదక్షిణలో పాల్గొంటుంటుంటే ఒక మానసిక,ఆధ్యాత్మిక ప్రశాంతత కలుగుతోందని సాక్షాత్తు శ్రీ వారు పాదం మోపిన కొండ ప్రదేశం కావడం వల్ల ఆయన సన్నిధిలోనే ఉన్నంత భక్తి భావన కలుగుతోందని భక్తులు విశ్వసిస్తున్నారు.ప్రతి నెలా శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు గోవింద నామస్మరణతో,హరి నామ కీర్తలతో,భజనలతో గిరిప్రదక్షిణలో క్రమం తప్పకుండా పాల్గొంటున్నామని భక్తులు తెలిపారు.స్తోతాద్రి గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం పట్టణ ప్రముఖులు శ్రీ గాలివీటి వెంకట రమణ వారి కుటుంబ సభ్యులు భక్తాదులకు కదిరి కొండ కొండల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద మహా ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదం,శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు మంచినీటి,మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు.ఆలయ అధికారులు ప్రజా ప్రతినిధులు శ్రీ వారి గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం రహదారి నిర్మాణం పూర్తి స్థాయిలో చేపడితే మరింత మంది భక్తులు పెద్దయెత్తున స్తోత్రాద్రి గిరిప్రదక్షిణలో పాల్గొనే అవకాశం ఉంటుందని భక్తులు,ధార్మిక సంస్థల ప్రతినిధులు,శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు ఆకాంషించారు.

## టీటీడీకి రూ.15 లక్షలు విరాళం

**అంకుశం న్యూస్ తిరుమల ఆగస్టు 19** హైదరాబాద్ కు చెందిన డాక్టర్ పి.శిల్పా, డాక్టర్ శ్రీధర్ రెడ్డి దంపతులు టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు బుధవారం రూ.15 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు.

